# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 123 పేజీలు - 6 శుక్రవారం 28 మార్చి 2025


## జమ్మూకశ్మీర్ కథువాలో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**తొలి అక్షరం/కశ్మీర్:** కశ్మీర్‌లోని కథువా జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతంలో జరిగిన భీకర కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించగా, ఐదుగురు భద్రతీ సిబ్బంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఐదుగురు ఉగ్రవాదుల చొరబాటు బృందాన్ని మట్టుబెట్టేందుకు భద్రతా దళాలు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేసినప్పుడు ఇలా జరిగిందని గురువారం అధికారులు తెలిపారు. రాజ్‌బాగ్‌లోని ఘాటి జుతానా ప్రాంతంల్లో జఖోలే గ్రామం సమీపంలో జరిగి ఈ కాల్పుల్లో దాదాపు ఐదుగురు ఉగ్రవాదులు పాల్గొన్నారు. కాల్పుల ఆరంభంలో ప్రత్యేక పోలీసు అధికారి భరత్ చలోత్రా ముఖానికి గాయాలయ్యాయి. జమ్మూలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చేరిన ఆయన పరిస్థితి ఇప్పుడు నిలకడగా ఉంది. కాగా, పోలీస్, సైనిక, సిఆర్‌పిఎఫ్ అదనపు బలగాలను వెంటనే ఆ ప్రాంతంలో మోహరించారు.



☛నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు☛తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు ☛అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది☛కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు☛కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భ ంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయ నేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వివరాలు 2లో

## సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

•సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ




**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** జిహెచ్ ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

పదో తరగతి పేపర్ లీకేజీపై

## విద్యార్థి పిటిషన్

- వచ్చే నెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

☛కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్ప రూ.2 లక్షల 20 వేల కోట్లు

☛వెల్లడించిన కాగ్ నివేదిక ...☛అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



**తొలిఅక్షరం/హైదరాబాద్,మార్చి27:** తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్టు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వివరాలు 2లో




## టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

**తొలి అక్షరం/కామారెడ్డి,మార్చి27:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు- చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను వివరాలు 2లో

## వందశాతం రుణామఫీ నిరూపిస్తారా...?

☛మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.

☛దొడ్డు వడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది

☛బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది

☛ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్



అసెంబ్లీలో సవాల్ విసిరారు. వివరాలు 2లో

## మృతదేహాల గుర్తించటానికి టన్నెల్ లోపలికి వెళ్లిన క్యాడవర్ డాగ్స్



**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,మార్చి27:** దోమల పెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరా యంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని వివరాలు 2లో

## డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహద పడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో

## పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

అసెంబ్లీలో సభ్యుల తీరుపై మండిపడ్డ శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు వివరాలు 2లో



# శాసనమండలి సభ్యులకు ఘన సత్కారం..

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరిం చారు. మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి , కూర రఘోత్తమ రెడ్డి అలుగుబెల్లి నర్సిరెడ్డి మహమూద్ అలీ సత్యవతి రాథోడ్ శేరి సుభాష్ రెడ్డి , యెగ్గె మల్లేశం , మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీ తో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావు సత్కరించారు. మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ , మంత్రులు డి. శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ , పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

# స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

## - డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

# కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

## - ఎప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి27:** కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు- చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-క్సై-÷-సజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానా కు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగు ల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిందే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.


# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్ లోపలికి వెళ్లిన క్యాడవర్ డాగ్స్

(మొదటి పేజీ తరువాయి)

బయటకు పంపిస్తు న్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవస రమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నా రు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హెూల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

## ● వచ్చే నెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



**తొలి అక్షరం/నల్గొండ, మార్చి27:** నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు-న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం పై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చు తున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదర కుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ- కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ-కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయూ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్ ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## పాపన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 27:** మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి నయీమ్ ప్రారంభించారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాటసారులు, ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నయీమ్ పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ గ్రామ పంచాయతీ సిబ్బంది లు అరవింద్, విజయ రావ్, నాగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లు పట్టివేత





**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 27:** పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామ శివారులోనీ మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తదుపరి చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. మండలంలో మంజీరా నది నుండి, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మీసేవా కేంద్రాలపైన చర్యలు తీసుకోవాలి: వంశీకృష్ణ



**తొలి అక్షరం/గోదావరిఖని:27:** రామగుండంలోని మీసేవా కేంద్రాలలో నిరుద్యోగ యువత నుండి అధిక మొత్తంలో అప్లికేషన్ పేరు మీద దోచుకుంటున్నారని మీ సేవా కేంద్రాలపైన కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం బిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఎమ్మార్వోని కలిసి వినతి అందజేశారు. అలాగే మీసేవ కేంద్రాలకు పర్మిషన్ ఒకచోట నిర్వహణ మరోకచోట నిర్వహిస్తున్నారని వారి పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు. బాధితులు ఎవరైనా మీ సేవ కేంద్రాలలో అధిక మొత్తంలో డబ్బు లు తీసుకున్నట్టు తన దృష్టికి తీసుకువస్తె చర్యలు తీసుకు ఒటాన్నానీ అదే విధంగా షిఫ్టింగ్ పర్మిషన్ లేని మీసేవ కేంద్రాల పైన చర్యలు తీసుకొని మీ సేవ కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు.

## న్యాయవాదులకు రక్షణ లేదా..?

### - ఖనిలో రెండవ రోజు నిరసన దీక్ష చేపట్టిన బార్ అసోసియేషన్

**తొలి అక్షరం/గోదావరిఖని: మార్చి 27:** రంగారెడ్డి బార్ అసోసియే షన్ సభ్యుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఇజ్రాయిల్ ను చంపాపేట్ వద్ద దుండగులు దాడి చేసి కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేయడాన్ని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటుచేసి, అమలు చేయాలని సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్ డిమాండ్ చేశారు. అందులో బాగాంగ 27నుండి 29వరకు మూడు రోజులు కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ముందర న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు చేయాలని, ఏకగ్రీవంగా తీర్మానించారు. గురువారం దీక్షలో సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, సంజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, శ్రీనివాస్, మనోహర్, జూపాక వెంకటేశ్వర్లు, ఉమర్ తదితరులు పాల్గోన్నారు.



# సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ

- 1930కి డయల్ చేయడంతో డబ్బు తిరిగొచ్చేలా చేసిన పోలీసులు
- పోలీసులకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు



**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి27:** మండలానికి చెందిన ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రూ 80 వేలు రూపాయలు పోలీసులు రికవరీ చేశారు.బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ 1930, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దర్యాప్తు ప్రారంభించి సైబర్ నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి డబ్బును రికవరీ చేశారు.సాంకేతిక ఆధారాల ద్వారా సైబర్ నేరస్థులు డబ్బును ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుల ఖాతాల్లో జమ చేశారు. సైబర్ మోసాలు ఈ ఆధునిక సమాజంలో రోజురోజుకీ పెరిగిపోతున్నారు. ఇన్నాళ్లు ఇలాంటి వారిని గుర్తించడం కఠినంగానే ఉండేది కానీ వారితో పాటు పోలీసులు కూడా కొత్త పంథాలను ఎంచుకోవడంతో ఇలాంటి దాడులకు పాల్పడేవారిని గుర్తించి వారి నుంచి సొమ్మును దాదాపుగా రికవరీ చేస్తున్నారు. మండల కేంద్రంలో రమేష్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి 80 వెలు రూపాయలు డబ్బులు మోసపోయానని తెలుసుకున్న ఆ వ్యక్తి 1930కి డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై నర్సింహులపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని ముందుగా నిందితుల బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేయించారు. అనంతరం బాధితుడు పోగొట్టుకున్న డబ్బు వివరాలు తెలుసుకొని అతనికి అందేలా చేశారు.పోగుట్టుకున్న డబ్బును రికవరీ చేసి అప్పగించిన పోలీసులకు ఎస్బిఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడు గుగులోతు రమేష్ పోలీస్ స్టేషన్కు వచ్చి కృతజ్ఞతలు తెలిపాడు. సైబర్ నేరగాళ్లు పోగుట్టుకున్న డబ్బును సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల నేరగాళ్ల ఖాతాను సీజ్ చేసి డబ్బును రికవరీ చేయవచ్చని ఎస్ఐ మాలోత్ సురేష్ సూచించారు.బాధితులు వారి ఖాతాలో డబ్బులు పోగొట్టుకున్నట్లయితే ఆలస్యం చేయకుండా 1930కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వారు పంపిన లింకులు తెరచి మోసాలకు గురవుతున్నారన్నారని అన్నారు.ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాలోత్ సురేష్ సూచించారు.

# మానుకోట జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన తోట సుభాష్, టీం

- 130 ఓట్లు ఆదిత్యంతో గెలిచిన తోట శుభాష్
- తెలంగాణా రాష్ట్రంలో చరిత్ర సృష్టించిన మానుకోట జిల్లా అసోసియేషన్ ఎలక్షన్ రాష్ట్రానికి వెన్నుముక
- జిల్లా వ్యాప్తంగా పోటా - పోటీ ఇరువర్గాలు ప్రచారం చేసినప్పటికీ తీవ్ర వ్యతిరేకతతో రమేష్ ప్యానెల్ ఓటమి పాలయింది





**తొలి అక్షరం/మహబూబాబాద్ 27 మార్చి:** మహబూబాబాద్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక 27-03-2025 గురువారం రోజు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఎలక్షన్ మహబూబాబాద్ జిల్లాలోని సాలార్ తండా సమీపంలో గల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల నూతన భవనంలో ఎన్నికలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సంబంధించి గౌరవ ముఖ్య అతిథులు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి సారాధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్స్ గా దేశబోయిన రామ్మూర్తి,కల్లూరి నాగేంద్ర చారి,కొలిపాక పుల్లారావు,యం డి నాసర్,పిట్టల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తుగా ఎలక్షన్స్ ప్రారంభం కావడంతో జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్లు ఎన్నిక స్థలానికి చేరుకొని తమ తమ ఓటును హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల అనంతరం ఎన్నికల కమిటీ కోట్ల లెక్కింపు నిర్వహించగా,మహబూబాబాద్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మొత్తం సభ్యుల సంఖ్య 786 కాగా అందులో ఓటు హక్కును వినియోగించుకున్న వారి సంఖ్య 652 ఓట్లు ఇందులో ఇరు వర్గాలకు పోలైన ఓట్ల సంఖ్య వేరువేరుగా తోట సుభాష్ ఏనుగు గుర్తుకు(392),నీలం రమేష్ ఇల్లు గుర్తుకు(262),ఇరువురు 130 ఓట్ల మెజార్టీతో తోట సుభాష్ విజయం సాధించారు. అనంతరం జిల్లాలోని ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు,అనంతరం డీజే సౌండ్ సిస్టంతో డ్యాన్సులతో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.

# సిడియు ఫార్మసి విభాగంలో బేగంకు డాక్టరేట్



**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 27:**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధకురాలు బేగం కు యూనివర్సిటీ గురువారం డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ మేరకు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య బోయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐసోలేషన్ అండ్ క్యారెక్టర్జేషన్ ఆఫ్ ఆంటీ ఆక్సిడెంట్ ప్రిన్సిపాల్ అండ్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ఆంటీ కాన్సర్ ఆక్టివిటీ ఆఫ్ పాలి హెర్బల్ బై ఇన్ విట్రో అండ్ ఇన్వైవ్ మెథడ్స్ అనే అంశంపై డాక్టర్ కంజర్ల నరసింహ పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తి చేశారు. ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్ వి పురుషోత్తం రెడ్డి, సీఈఓ సాత్విక రెడ్డి, వాయిస్ ఛాన్సలర్ ఆచార్య శంకర్ లింగం, రిజిస్టర్ ఆచార్య ఎం రవీందర్, డిన్ రీసెర్చ్ ఆచార్య క్రిస్టోఫర్ రూబెన్, ఫార్మసీ డిన్ ప్రొఫెసర్ పి శంకరయ్య, ఆచార్య ఈగ జగదీష్, అసిస్టెంట్ రిజిస్టర్ గాదె రాంబాబు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు డాక్టరేట్ బేగం ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

- రాష్ట్ర నార్కోటిక్స్ డిజి సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య
- డ్రగ్ పోస్టర్ ప్రదర్శనలో రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్27:** రాష్ట్ర నార్కోటిక్స్ డిజి సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య తో కలిసి యాంటి డ్రగ్ పోస్టర్ ప్రదర్శనలో పాల్గొన్న మొగలిగిద్ద వాసి, రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి . పోస్టర్ ఆవిష్కరణలో తనకు వచ్చిన అవకాశం సంతోషం కలిగిందని, అలాగే డ్రగ్స్ నిర్మూలనలో తన బాధ్యత పెరిగిందని కూడా తెలపడం జరిగింది.ఈరోజు జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల (ఎం సి హెచ్ ఆర్ డి సి) కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని



డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన ఎలా చేపట్టాలి, డ్రగ్స్ వల్ల ఎలాంటి నష్టాలు, మార్పులు వస్తాయి, అలాంటి విద్యార్థులను ఎలా గుర్తుపట్టాలి అనే అంశాల మీద తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్స్ అధిపతి , డిజీ ఐపీఎస్ ఆఫీసర్ శ్రీ సందీప్ శాండిల్య వివరించారు. నార్కోటిక్స్ అనేది మద్యం నుంచి స్టార్ట్ అయ్యి అతి ప్రమాదకరమైనటువంటి కెమికల్స్ లోకి వెళ్లిపోయిందని ఈరోజు యువత దీనికి బానిసై వాళ్ళ జీవితాలు పూర్తిగా నాశనం చేసుకుంటున్నారని, తక్షణ కర్తవ్యంగా దీనిని ఆపవలసిన బాధ్యత ఎంతో ఉందని వివరించారు. పోలీస్ వారి బాధ్యతనే కాకుండా సమాజంలో తల్లిదండ్రులది , చదువు చెప్పే గురువులది కూడా అంతే బాధ్యత ఉందని వారి సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా శత్రు దేశాలు భారతదేశం మీద బాంబులతో కాకుండా యువతను, వారి శక్తిని నిర్మూలించేటువంటి డ్రగ్స్ సరఫరా పైన దృష్టి పెట్టి దొడ్డి దారిన దేశంలోకి పంపి యువతను నిర్వీర్యం చేయాలని ప్రణాళికలతో ఉందని బాధ వ్యక్తం చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో, పక్క రాష్ట్రాల్లో వాడుతున్న వివిధ రకాల ఆధునిక డ్రగ్స్ ను వాటి వల్ల వచ్చే దుష్ప్రభావాలను, డ్రగ్స్ ద్వారా నిజంగా జరిగిన సంఘటనలు వీడియోలు ద్వారా డిగ్రీ కళాశాల అధ్యాపకులకు వివరిస్తూ ఏం చేయాలో కూడా వివరించారు . ఎక్కడైనా పౌరులకు డ్రగ్స్ పై అనుమానం వచ్చినా 1908 కు కాల్ చేస్తే పోలీసు వారు తగు చర్యలు తీసుకుంటారని చెప్పడం జరిగింది. లోకల్ గా వాడేటువంటి వైట్నర్ల గురించి డాక్టర్ రవీందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఎంతో వివరంగా సమాచారం అందించారు. ఈ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి డిగ్రీ కళాశాలలో విధిగా యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని పేర్కొనడం జరిగింది.డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మీడియాతో పంచుకున్న విషయాలు ఏమిటంటే రోజురోజుకు ఇతర రాష్ట్రాల వ్యక్తుల వలస పెరుగుతున్న నేపథ్యంలో కళాశాలలో, పాఠశాలలో, చుట్టుపక్కల ఎవరు డ్రగ్స్ వాడినట్టు తెలిసినా కూడా మన మన సామాజిక బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వగలరని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ లు, డీఎస్పీలు సిఐలు, 200 పైగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ లు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక

- రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం



**తొలి అక్షరం/ఖమ్మం, మార్చి 27 :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్లోఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహాసభఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఆర్టిఐ 2005 ద్వారా మండల మహిళా సంఘాలపై సమాచారంపై డిఆర్ డిఓకి లేఖ



తొలిఅక్షరం/మార్చి 27 (చెన్నారావుపేట): మండలంలోని వివిధ గ్రామాలలో సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) సెక్షన్ 4(4 ) సెక్షన్ 2(జె) ప్రకారం మండల కేంద్ర పరిధి లో గ్రామాల లోని సబ్సిడీ యంత్రాల గురించి,మంజూరైన పావలా వడ్డీ రుణాల,శ్రీనిధి నిధుల వివరాలను 2020 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు మండలం పరిధిలోగల గ్రామంలో మంజూరైన నిధులు,ఇన్సూరెన్స్, ప్రమాద బీమా క్లైమైన వివరాలు, అలాగే సీ.ఎ లకు ఉండవలసిన కనీస అర్హతలు, సంఘాలలోని సభ్యులు పొందే లోను అర్హతలు, ఇవ్వబడినటువంటి సబ్సిడీ యంత్రాల స్థితిగతులను, దాని ద్వారా పొందుతున్న ఆదాయాల వివ వివరాలను,సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం డి.ఆర్.డి ఓ నీ సమాచార సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రాము పటేల్ కోరారు.

## గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం

**- తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం!**



తొలిఅక్షరం/మరిపెడ: తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారి నేతృత్వంలో గిరిజన ఎమ్మెల్యేలు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు.ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం.ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం!ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్,నాయిని రాజేందర్ రెడ్డి,బత్తుల లక్ష్మ రెడ్డి, జైవీర్ రెడ్డి,మందుల సామెల్ పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

తొలిఅక్షరం/మంథని: శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం తేది 29-3-2025 శనివారం రోజున ఉదయం 9:00 నుండి మధ్యహ్నాం 1.30గంటలకు వరకు పటేల్ ఐ కేర్ మంథని మరియూ మెడికవర్ హాస్పిటల్ సహకారంతో పెద్దపెల్లి జిల్లా మంథని మండలంలోని ఉప్పట్ల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం,ఉచిత గుండె, మధుమేహం, కంటి పరీక్షలు నిర్వహించాబడును. స్థలం , ఊపట్ల గ్రామపంచాయతీ వివరాల కోసం.. శ్రీ వైద్య ఫౌండేషన్ రంజిత్ కుమార్ 9515427257

## వాటర్ సప్లై లికేజ్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

తొలిఅక్షరం/కోరుట్ల మార్చి 27: మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పాత మున్సిపల్ ముందర వాటర్ సప్లై లీకేజ్ పనుల ను పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ పట్ట ణంలో వాటర్ లీకేజ్ లేకుండా మరి యు మంచినీరు కలుషితం కాకుం డా చూడాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగా లని ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ క లపాలని సిబ్బందికి ఆదేశించినారు మిషన్ భగీరథ నల్లనీరు పట్టుకో కుండా రోడ్లపై వదిలేసినచో ఆ నల్లా లను డిష్ కనెక్షన్ చేయాలని ఆదే శించి నారు నల్ల బిల్లులు కట్టని వా రు వెంటనే కట్టాలని తెలియజేసి నారు.సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలుత ప్పవని హెచ్చరించారు ఇన్చార్జి సా నిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్వి రాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు




## నిరుపేద కుటుంబం నుంచి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వరకు ఎదిగిన

# సుతారి మేస్త్రి కొడుకు బర్ల ప్రవీణ్

తొలి అక్షరం/చెన్నారావుపేట, మార్చి27: వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన బర్ల ప్రవీణ్ అనే యువకుడు పట్టు విడవకుండా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించుట లక్ష్యంగా భావించి ఎట్టకేలకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా ఉద్యోగాన్ని సాధించాడు గతంలో వీఆర్వో ఉద్యోగం రెండు మార్కుల తేడాతో పంచాయితీ కార్యదర్శి 20 రోజుల వయసు తేడాతో చే జారినప్పటికీ.ఆ యువకుడు నిరాశ చెందక ఆత్మవిశ్వాసంతో ఎన్నో అవరోధాలను ఎదిరించి ఎట్టకేలకు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు.ఈశుభ సందర్భాన ప్రవీణ్ తన యొక్క మనోగతాన్ని తొలిఅక్షరం తో పంచుకున్నాడు. ప్రవీణ్ మాట్లాడుతూ ..తొలి అక్షరం దినపత్రికకు కృతజ్ఞతలు తెలియ జేసాడు.ఒక దళిత సామాజిక వర్గ స్థాయి నుంచి వచ్చిన నన్ను సమాజనికి, నా యొక్క విజయాన్ని తెలియజేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు.ముందుగా నాది పెద్ద కుటుంబం తల్లిదండ్రులు,బర్ల రాజు అలివేల,మేం నలుగురు సంతానం,మా అమ్మ చిన్నప్పటి నుండి చిరు వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ ఉండేది.. తండ్రి రాజు సుతారి మేస్త్రి గా చిన్న చిన్న పనులను చేస్తూ ఇరువురు పెద్ద కుటుంబాన్ని పోషించుకునేవారు అయితే ఈ క్రమంలో ఇద్దరు చెల్లెల పెళ్లిలు అవ్వడంతో కుటుంబంలో మరింత ఆర్థికపరమైనటువంటి పరిస్థితులు ఇబ్బందులు తలెత్తాయి,చిన్న చెల్లి అయిన ఆమని కుటుంబ భారాన్ని తన వంతుగా మీద వేసుకొని ప్రైవేటులో ఒక ఉద్యోగాన్ని నిర్వర్తిస్తూ తన ఇంటి ఆర్థిక పరిస్థితులకు అండగా నిలిచిందని.కానీ ఇటీవలే తండ్రి అనారోగ్యం పాలవడంతో ఆర్థిక భారం కాస్త మరింత ఎక్కువైంది.ఈ ఆర్థిక భారాలను దూరం చేయడానికి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం లక్ష్యంగా పెట్టుకుని పట్టుదలను విడవక ఆర్థిక అవసరాలకు పూర్తిగా అమ్మ,చెల్లెళ్ల,మీద ఆధార పడుతూ..కొద్ది రోజులుగా తన జీవితాన్ని గడపవలసి వచ్చింది అసలే నిరుపేద వ్యవసాయ కూలీల జీవితం పైగా పెద్ద కుటుంబం అదనపు భారంతో మానస కూడా అండగా తోడైంది. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ముఖ్యమని నిర్ణయాన్ని తీసుకొని చదవడం ప్రారంభించాడు ప్రిపరషన్ కొనసాగిస్తూ మధ్యలో కూరగాయలు అమ్ముతూ ఉపాధిహామీ పనికి పోతుకూడా, చదువే స్థితిగతులను మారుస్తుందని నిర్ణయించుకున్నా.. అలా నమ్మిన సిద్ధాంతమే నన్ను విజయం వైపు నడిపించింది. పెదరికము లో కూద నలుగురు పిల్లలని ఉన్నత చదువులు చదివించి అనారోగ్యం పాలైన నా తండ్రి కళ్ళల్లో ఉద్యోగం సాధించి ఆనందం చూడడం ఏంతో సంతోషాన్ని ఇచ్చింది. **ఉద్యోగం సాధించుటలో స్టడీ సర్కిల్ సహకారం అత్యంత విలువైనది..** వేలకు వేలు పోసి కోచింగ్ తీసుకునే పరిస్థితి తనకు లేదంటూ అలాంటి సమయంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక వరం లా కనిపించింది అని తెలియ జేశాడు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ లో మెరిట్ సాధించి స్టడీ సర్కిల్స్ సీటు సాధించడం తో తన లక్ష్యాన్నికి ఒక మలుపులా మారింది అని అక్కడ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎర్రగట్టు స్వామి సారు స్టడీ సర్కిల్ క్లర్క్ కిరణ్ గారు తనని ఎంతగానో ప్రోత్సహించేవారు అని ఆ స్టడీ సర్కిల్ తనకు కోచింగ్ మాత్రమే కాకుండా తన లక్ష్యసాధనకు కావలసిన ప్రేరణ సాధనకు కావలసిన మార్గదర్శకాలు పొందడానికి తన వెళ్లే మార్గానికి మరింత దోహదపడ్డాయని తెలియజేశాడు.**ఉద్యోగం సాధించుటలో ఆప్తమిత్రుల సహకారం.** ఒకరు ఆర్థిక భరోసాధైర్యాన్ని ఇస్తే, మరొకరు మానసిక ప్రోత్సాహంలో ధైర్యాన్ని ఇచ్చి,ముందుకు నడిపించేవారు ఆ వరుసలో మేనమామ మాదారపు శ్రీనివాస్, మెనత్త పద్మ ,బావ నరేష్ మిత్రులు మాదారపు కళ్యాణ్,సప్పిడి నరేష్,రాకం వేణు,వన్నాల మోహన్,మేడం కుమార్,మంద యాకాంబరం, లాంటి ఎందరో దగ్గరి వారు నన్ను ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ ఉద్యోగం సాధించుటలో నాకు వారి పూర్తి సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.**ఉద్యోగం సాధించుటలో అంబేద్కర్ జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం...**అంబేద్కర్ తన కోసం కాదు తనలాగా అణగారిన వర్గాల కోసం జీవించి వారి ఉన్నతికి ప్రతి



ఒక్కరు తోడ్పడాలి అని చెప్పిన మాటలు నన్ను ఎంతగానో స్ఫూర్తిగా చేశాయి,చదువు ఒక్కటే మన జీవితాలను మార్చగలదు అని అంబేద్కర్ చెప్పిన మాట తనకి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన త్యాగం, నిమ్న వర్గాల కోసం చేసిన కృషి,వలనే తాను చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించానని,అంబేద్కర్ సూచించిన పె బ్యాక్ టు సొసైటీ అనే నినాదం తనకి ఎంతో ఇష్టమని అది భవిష్యత్తులో కూడా నాలాంటి నిరుపేద చదువుకోవాలి.. ఉద్యోగం సాధించుకోవాలని భావించే యువతి యువకులకు నా యొక్క సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తాను.

## రంజాన్ తోఫాను అందించడం ఆదర్శనీయం

- బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్
- రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు చెర్క శివ సహకారంతో తోఫా పంపిణీ చేయడం పట్ల అభినందనలు





తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్27: రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ 10 వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు చెర్క శివ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను ఇవ్వడం ఆదర్శనీయమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేసిన అనంతరం మాట్లాడారు. ముస్లింల అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని, అల్లా కృప వల్ల తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంజాన్ మాసంలో తోటి ఇస్లాం మిత్రులకు దానధర్మాలు చేయడం ఆనవాయితని, తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకుడు శివ తోఫా పంపిణీకి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్. నటరాజ్, నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చిన్న యాదగిరి, సాదిక్, బిలాల్, అష్రఫ్, అజహార్, నిజాం, మహమూద్, భిక్షపతి, సందీప్ సింగ్, రాఘవేందర్, పవన్ సింగ్, నవీన్ దుమ్మని, రహమత్ అలీ, వినోద్, సాయి యాదవ్, మంగ శ్రీశైలం, మల్లేష్, మధు, రాజశేఖర్, పాండు, మూర్తి, రఘు తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి క్రీడా ప్రోత్సాహం

- క్రీడాకారుల కోచింగ్ నిర్వహణకు 5 వేల నగదు ప్రోత్సాహం
- ఒక క్వింటా బియ్యం పంపిణీ



తొలి అక్షరం/మార్చి,27 (చెన్నారావుపేట): తెలంగాణ రాష్ట్ర పురుషుల, మహిళల ఖో ఖో జట్లకు కోచింగ్ క్యాంపు నిర్వహణ కి 5000 రూపాయలు,1 క్వింటా బియ్యంని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా క్రీడా నిర్వాహకులు కోట రాంబాబు మాట్లాడు తూ.. ఎస్సై రాజేష్ రెడ్డి క్రీడారంగంలో ప్రావీణ్యం కలిగిన క్రీడాకారుడని యూనివర్సిటీలో పలు క్రీడల్లో పాల్గొని తన ప్రతిభను చూపి ఎన్నో అవార్డులను అందుకున్నారని, తెలియజేశారు.అదేవిధంగా.ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని నిర్వర్తిస్తూ క్రీడారంగ స్ఫూర్తిని ఇతరుల్లో కలిగించే విధంగా తన ప్రోత్సాహకం ఉన్నందుకు తన గురువుగా నేను గర్వ పడుతున్నానని తెలియజేశారు తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ తరపున చెన్నారావుపేట మండల ఎస్సై రాజేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న మన్నారు.

## సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి

- పీర్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ మోబిన్ ఘోరీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





తొలి అక్షరం/ఫరూక్ నగర్,మార్చ్27: ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని, సమాజంలో అందరూ సోదర భావంతో మెలగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం పీర్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ మోబిన్ ఘోరీ ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. రంజాన్ మాస విశిష్టతను మాజీ ఎమ్మెల్యే గారు కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ముస్లిం సోదరసోదరి మనుల ఒదరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణాలు... గ్రామాల అభివృద్ధికి నిలయాలు

- పిట్టల గడ్డ తండాలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం
- ఆంజనేయ స్వామి విగ్రహ దాత ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్27: దేవాలయ నిర్మాణాలు గ్రామాల అభివృద్ధికి నియాలు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కందివనం గ్రామం వద్దగల పిట్టల గడ్డ తండాలో తండా వాసులు నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాన్ని చేపట్టారు. దేవాలయ నిర్మాణానికి సంబంధించి దేవాలయంలో ప్రతిష్టింప చేయడానికి కావలసిన విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చారు. విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చినందుకు తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. శాసనమండలిలో సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డికి బదులుగా మాజీ ఎంపిటిసి కట్న మాధవి రవీందర్, మొగిలిగిద్ద గ్రామ నాయకుడు గుట్ట రాజు తదితరులు పాల్గొని విగ్రహ విరాళాన్ని తండా వాసులకు అందించారు. ఈ కార్యక్రమంలో తండా వాసులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





## సన్‌రైజర్స్‌ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు ఆకాశ్ చోప్రా సూచనలు

గత ఐపీఎల్ సీజన్? నుంచి సర్?రైజర్స్? హైదరాబాద్? జట్టు అన్?స్టాపబుల్?గా దూసుకెళ్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీశ్? కుమార్ రెడ్డి వంటి ప్లేయర్లు 2024లో అద్భుతంగా రాణించారు. అయితే ఇప్పుడు స్టార్ హిట్టర్? ఇషాన్? కిషన్? రాకతో జట్టు మరింత ప్రమాదకరంగా తయారైంది. 2025 సీజన్?లో తొలి మ్యాచ్?లోనే రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది ఎస్?ఆర్?హెచ్?. రాయల్స్?కు 286/6 టార్గెట్ హైదరాబాద్? ఇచ్చింది. ఈ జట్టులోని టాప్? ఆరుగురు ప్లేయర్లు 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్? నమోదు చేశారు.ఇషాన్ కిషన్? 47 బంతుల్లో 106 పరుగులు సాధించగా, ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. అభిషేక్ (24), హెన్రిచ్ (34), నితీష్ (30), అనికేత్ వర్మ (7) దూకుడుగా బ్యాటింగ్ చేశారు. రాజస్థాన్? ఎంత ప్రయత్నించినా 242/6 స్కోరు చేసి 44 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. గురువారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్? జరుగుతున్న నేపథ్యంలో సన్?రైజర్స్?పై భారత్? మాజీ క్రికెటర్? ఆకాశ్? చోప్రా ఆసక్తికరవ్యాఖ్యలు చేశాడు. ఎస్?ఆర్?హెచ్? బ్యాటర్లపై స్ట్రైక్? రేటుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సన్?రైజర్స్?ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు పలు సూచనలు చేశాడు. “ఎవరు అలా (క్రికెట్) ఆడతారు? ఆ జట్టు బ్యాటర్ల స్ట్రైక్ రేట్ల గురించి సన్?రైజర్స్ ఓ వీడియోను అప్‌లోడ్ చేసింది. వారిలో ఒక్కరికి కూడా 200 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ లేదు. వారందరూ 200 మార్కును తాకుతున్నారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయడం మంచిది. ఎల్?ఎస్?జీ పరుగులు చేసి ఎస్?ఆర్?హెచ్?పై ఒత్తిడి పెంచాలి. సన్?రైజర్స్?ను పరీక్షించగల ఏకైక మార్గం అదే. ఎందుకంటే వారు ముందుగా బ్యాటింగ్ చేస్తే, మీకు ఎలాంటి అవకాశం ఇవ్వరు” అని అన్నాడు.

# బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?

### ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింహ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్శానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహిం చడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే



ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. %జుూాచీఎతీఱఎఱఅటశీ% ప్రకారం, %ఔజూ, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీ కరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్ట్‌లలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురా వాలని %ఔజూ% కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.

## ముంబైలో నివాసం విషయంలో వచ్చిన విభేదాలే కారణమా!

**● యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులపై చర్చ**

టీమిండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఇటీవలె తన మాజీ భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు తరఫున ఆడుతూ బిజీ ఉన్నాడు. అయితే.. కోర్టులో పరస్పర అంగీకరంతో విడిపోతున్నట్లు ఈ చాహల్, ధనశ్రీ ప్రకటించినప్పటికీ.. వారి విడాకులకు ఒక బలమైన కారణం ఉందనే సంచలన విషయం తాజాగా బయటపడింది. అసలు విషయం ఏంటంటే.. 2020లో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి ధనశ్రీ హర్యానాలోని చాహల్ ఇంట్లో భర్త, అత్తమామలతోనే కలిసి ఉంటుంది. డ్యాన్స్ షోలతో పాటు ఇతర అత్యవసర పనులు ఉన్న టైమ్‌లో హర్యానా నుంచి ముంబైకి వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మనం ముంబైలోని ఉందామని చాహల్‌ను కోరింది ధనశ్రీ. కానీ, అందుకు చాహల్ ఒప్పుకోలేదు. తన తల్లిదండ్రులతో పాటు ఇక్కడే హర్యానాలోనే ఉండాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య విభేదాలకు కారణం అయింది. తల్లిదండ్రులతో కలిసి హర్యానాలోనే ఉందామని చాహల్, లేదు.. మనం ముంబైలో వేరే కాపురం పెడదామంటూ ధనశ్రీ పట్టుబట్టారు. ఎక్కడ ఉండాలనే విషయంలో ఇద్దరి మధ్య ఏకాభ్రియం రాకపోవడంతో.. విడాకులు తీసుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందు కోసం ఫ్యామిలీ కోర్టులో విడాకులకు అప్లై చేయగా.. వారికి కోర్టు ఆరు నెలల కూలింగ్ పిరియడ్ ఇచ్చింది. కానీ, ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. తమకు వెంటనే విడాకులు కావాలని, తాము రెండేళ్లుగా విడివిడిగానే జీవిస్తున్నామంటూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు వీరికి విడాకులు మంజూరు చేసింది. ఇలా వేరే కాపురం పెట్టాలనే ఆలోచన ఇద్దరి మధ్య వివాదా నికి కారణమై.. చివరికి విడిపోయేలా చేసిందని విశ్వసనీయ సమాచారం. అయితే విషయంపై అటు ధనశ్రీ కానీ, చాహల్ కానీ లేదా వారి కుటుంబ సభ్యులు కానీ ఈ విషయంపై స్పందిం చలేదు. ఇద్దరు పరస్పర అంగీకారంతోనే విడిపోతున్నట్లు విడాకుల పిటీషన్‌లో పేర్కొన్నారు.



## ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది

**- రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్**

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. అదనంగా 20 పరుగులు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో గౌహతి వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రియాన్ పరాగ్.. ప్రణాళికలను అమలు చేయలేకపోయామని చెప్పాడు. క్వింటన్ డికాక్ అసాధారణ బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను దెబ్బ తీసాదన్నాడు.’ఈ వికెట్‌పై 170 పరుగులు మంచి స్కోర్. మేం 170 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ చేశాం. ఈ వికెట్ గురించి తెలిసే నేను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాను. కానీ మేం 20 పరుగులు తక్కువగా చేశాం. బౌలింగ్‌లో క్వింటన్ డికాక్‌ను త్వరగా ఔట్ చేయాలనేది మా ప్లాన్. కానీ అది జరగలేదు. దాంతో మేం మిడిల్ ఓవర్లలో అతన్ని ఔట్ చేయాలని ప్రయత్నించాం. కానీ అతను అసాధారణ బ్యాటింగ్‌తో విజయాన్ని లాగేసుకున్నాడు. అతనికి హ్యాట్సాఫ్. నేను నెంబర్ 3లో బ్యాటింగ్ చేయడం సంతోషంగా ఉంది. గతేడాది నేను నాలుగో స్థానంలో ఆడాను. చాలా సంతోషంగా ఆ బాధ్యతను నిర్వర్తించాను.ఈ ఏడాది మా టీమ్‌మేనేజ్‌మెంట్ మూడో స్థానంలో ఆడాలని చెప్పింది. కాబట్టి జట్టు కోరుకున్న స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు నేను ప్రొఫెషనల్‌గా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గతేడాదితో పోలిస్తే.. ఈ సారి మా జట్టు చాలా యంగ్‌గా ఉంది. సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. ధ్రువ్ జురెల్(28 బంతుల్లో 5 ఫోర్లతో 33), యశస్వి జైస్వాల్(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/17), మోయిన్ అలీ(2/23), హర్షిత్ రాణా(2/36), వైభవ్ అరోరా(2/33) రెండేసి వికెట్లు తీయగా.. స్పెన్సర్ జాన్సన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం కేకేఆర్ 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. క్వింటన్ డికాక్(61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) , అంగ్‌క్రిష్ రఘువంశీ(17 బంతుల్లో 2 ఫోర్లతో 22 నాటౌట్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో వానిందు హసరంగా ఒక్కడే వికెట్ తీసాడు.



## ఇండియా-ఏ తరఫున ఆడనున్న కోహ్లీ, రోహిత్ శర్మ!

టీమిండియా ఆటగాళ్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రతీ రోజు మ్యాచ్‌తో క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఐపీఎల్ ఫీవర్‌తో ఊగిపోతుండగా.. మరోవైపు బీసీసీఐ ఓ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ఇండియా–ఏ తరఫున ఆడాల్సిందిగా కోరే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. అదేంటి.. ఈ దిగ్గజ క్రికెటర్లు ఎందుకు ఇండియా–ఏ జట్టు తరఫున ఆడాలి? అని అనుకుంటున్నారా? అందుకు ఓ కారణం ఉంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల లాంగ్ సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 20 నుంచి ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది.2025–27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ ఈ సిరీస్ నుంచి ప్రారంభం అవుతుంది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎంతో కీలకమైన ఈ సిరీస్‌లో టీమిండియా ఎలాగైన మంచి ప్రదర్శన చేయాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసమే ఈ సిరీస్ కోసం భారత ఆటగాళ్లను రెడీ చేసేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఈ సిరీస్‌కు ముందు, ఇండియా–ఏ జట్టును మే 30 నుండి రెండు టూర్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్ కు పంపనుంది. మొదటి నాలుగు రోజుల మ్యాచ్ మే 30 నుండి కాంటర్‌బరీలోని సెయింట్ లారెన్స్‌లోని స్పిట్‌ఫైర్ గ్రౌండ్‌లో జరుగుతుంది. రెండవ మ్యాచ్ ఒక వారం తర్వాత జూన్ 6న నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఈ రెండింటిలో తొలి మ్యాచ్‌లో ఇండియా–ఏ జట్టులో సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఉండే ఛాన్స్ ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లో గత కొంతకాలంగా ఈ సీనియర్ క్రికెటర్లు సరైన ప్రదర్శన చేయలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లీ ఒక సెంచరీ చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేదు. కేవలం 23.75 యావరేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇక రోహిత్ అయితే దారుణంగా విఫలం అయ్యాడు. ఒక మ్యాచ్‌కు తనే స్వయంగా దూరంగా ఉన్నాడు. వీరిద్దరూ ఇంగ్లండ్ సిరీస్‌లో ఎంతో కీలకం. వీరిని ఫామ్‌లోకి తీసుకొచ్చేందుకే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ ప్లే ఆఫ్స్ 20, 21, 23 తేదీల్లో జరగనున్నాయి. అలాగే ఫైనల్ మే 25న జరుగుతోంది. ఒక వేళ ముంబై, ఆర్సీబీ ఫైనల్‌కు చేరితే.. రోహిత్, కోహ్లీ బిజీ షెడ్యూల్‌తో తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉంది. మరి దీన్ని బీసీసీఐ ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

## ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది

**● సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్**

ఐపీఎల్ 2025లో భాగంగా మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోంది. సీఎస్కే – ఆర్సీబీ జట్లు హోరాహోరీగా తలపడనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. మ్యాచుకు ముందు కీలక కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీతో తలపడితే ఎలా ఉంటుందో వివరించాడు.జియోస్టార్ స్టార్ నహీ ఫార్‌లో రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. “ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందు కు నిజంగా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ముఖ్యంగా ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ పై ఆడేందుకు రెడీగా ఉన్నాను. రజత్ పటీదార్ ను సారథిగా ఎంపిక చేసి ప్రకటించినప్పుడు వెంటనే నేను అతడికి మెసేజ్ చేసి అభినందించాను. మేం గత కొన్నేళ్లుగా మంచి స్నేహితులుగా ఉన్నాం. ఒకరినొకరు బాగా తెలుసు. పైగా ఆర్సీబీ బలమైన జట్లలో ఒకటి.” అని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో తలపడటం ఎలా ఉంటుందో వివరించాడు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. “వా ళ్లు ప్రతిఏడాది గొప్పగానే చేస్తారు. ఈ ఏడాది కూడా గొప్పగానే ప్రారంభించారు. అయితే ప్రత్యర్థి జట్టులో విరాట్ కోహ్లీ ఉంటే, బరిలోకి దిగి ఆడుతుంటే, అతడితో మరింత తలపడాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. చాలా కాలం నుంచి అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ఆర్సీబీ, దేశం తరఫున నిలకడగా అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది. అందుకే ముంబయి ఇండియన్స్ తర్వాత మేం అత్యంత ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూసే రెండో మ్యాచ్ ఇదే” అని రుతురాజ్ పేర్కొన్నారు.





# వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక

**• ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు • ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఫోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆమె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సందడి చేస్తుంటారు. రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.

## ఎన్టీఆర్‌తో తెలుగులో మాట్లాడిన జపాన్ అభిమాని

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర ప్రమోషన్స్‌లో బిజిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన తారక్ అక్కడి మీడియాతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే ప్రమోషన్స్ అనంతరం అభిమానులను కలుసుకున్న తారక్‌కి ఒక లేడి అభిమాని షాక్ ఇచ్చింది. ఆమె తారక్ వద్దకి వచ్చి.. తారక్ అన్న నేను ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చూసి తెలుగు నేర్చుకున్నాను. నేను మీతో తెలుగులో మాట్లాడలని రెండు ఏండ్ల నుంచి ఈ తెలుగు బుక్‌ని పట్టుకుని తిరుగుతున్నాను. మీరు నా లైఫ్‌కి స్ఫూర్తి.. అని ఆమె చెప్పాగా.. తారక్ మాట్లాడుతూ.. మీరు మా అందరికీ పెద్ద స్ఫూర్తి అంటూ ఆ అభిమానికి ఆటోగ్రాఫ్‌ని ఇచ్చిన వీడియోను పంచుకున్నాడు. నేను జపాన్ వెళ్లిన ప్రతిసారి నాకు అందమైన జ్ఞాపకాలను అందిస్తుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ఒక జపనీస్ అభిమాని నాతో సినిమా చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని చెప్పడం నన్ను నిజంగా కదిలించింది. సినిమా, భాషల పట్ల ప్రేమికుడిగా ఉన్న నాకు, ఒక సినిమా రెండు సంస్కృతుల మధ్య సేతువుగా పనిచేసి, ఒక అభిమానిని ఒక కొత్త భాష నేర్చుకునేలా ప్రేరేపించడం అనేది నేనెన్నటికీ మరచిపోలేని విషయం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ ఇలాంటి అద్భుతాలను సృష్టిస్తుండటం మరోసారి దాన్ని జరుపుకోవడానికి కారణం అయింది. జపనీస్ అభిమాని నాతో తెలుగులో మాట్లాడినప్పుడు, ఆమె కళ్లలో పట్ల ఉన్న ఆరాధన.. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అంకితభావం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఒక సినిమా కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, భాషలను, సంస్కృతులను కలపడానికి ఇంతటి శక్తిని కలిగి ఉంటుందని ఆ క్షణంలో నేను గ్రహించాను. ఇది నా జపాన్ పర్యటనలోనే అత్యంత ప్రత్యేకమైన అనుభవంగా మిగిలిపోయిందంటూ తారక్ రాసుకోచ్చాడు.



# గేయ్ మార్చేసిన ధన్య బాలకృష్ణ

ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.





# నితిన్‌కు క్షమాపణలు చెప్పిన ఆది పినిశెట్టి

టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ నటించిన తాజా చిత్రం రాబిన్ హుడ్. ఛలో, భీష్మ చిత్రాలను తెరకెక్కించిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఎక్స్‌ట్రార్డీనరి మ్యాన్ తర్వాత నితిన్ తో మరోసారి జత కట్టింది శ్రీలీల. అలాగే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ పోషించనున్నాడు. ఇక కేతిక శర్మ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నితిన్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు మరో నటుడు ఆది పిని శెట్టి. అదే సమయంలో ఒక విషయంలో తనను క్షమించాలని నితిన్ ను కోరాడు. ఈ మేరకు ఆది పినిశెట్టి చేసిన ట్వీట్ ఇప్పుడు వైరలవుతోంది. గత నెలలో ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్దం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో లక్ష్మీ మేనన్ హీరోయిన్ గా నటించింది. ఆకట్టుకునే కథా, కథనాలు, విజువల్స్, బీజీఎమ్ ఇలా శబ్దం సినిమాలో చాలా పాజిటివ్ అంశాలు ఉండడంతో ఆడియెన్స్ ను బాగానే మెప్పించింది. అయితే శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో నితిన్ ఒక ట్వీట్ చేశాడు. ఆది పినిశెట్టితో పాటు శబ్దం మూవీ యూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. తన సినిమా ప్రమోషన్ల లో బిజీగా ఉన్న ఆది పినిశెట్టి నితిన్ ట్వీట్ కు రిప్లై ఇవ్వలేక పోయాడట. నితిన్ సినిమా రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆది పినిశెట్టి ట్వీట్ పెట్టాడు. నితిన్ కు సారీ చెబుతూ రిప్లై ఇచ్చాడు. 'ఇంత లేట్ అయినందుకు సారీ. అప్పుడు శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో ఇష్యూ ఉండడం వల్ల సరిగ్గా స్పందించలేకపోయాను. ఇంత లేటుగా రిప్లై ఇస్తున్నందుకు సారీ' అని ట్వీట్ చేశాడు. అలాగే నితన్ రాబిన్ హుడ్ సినిమా యూనిట్ కు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పాడు ఆది పినిశెట్టి. ప్రస్తుతం ఈ ట్వీట్ కూడా నెట్టింట వైరలవుతోంది.

# విక్రమ్ సినిమాకు ప్రమోషన్ నిల్

**• ఆశాజనకంగా లేని కలెక్షన్లు**

చియాన్ విక్రమ్ తమిళ హీరో అయిన తెలుగులోను ఆయనకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ సినిమాలని ప్రేక్షకులు ఎంతో ఆదరిస్తుంటారు. అయితే అపరిచితుడు తరువాత మళ్లీ విక్రమ్ ఆ రేంజ్ సక్సెస్ చూడలేకపోతోన్నాడు. ఇటీవల విక్రమ్ చేసిన ప్రయోగాలన్నీ కూడా విఫలం అయ్యాయి. తంగలాన్ అంటూ విచిత్ర ప్రయోగం చేసి చాలా కష్టపడ్డాడు. కాని ఆ సినిమాకి రావల్సినంత గుర్తింపు రాలేదు, మూవీ కూడా సక్సెస్ కాలేదు. అయితే తాజాగా విక్రమ్ హీరోగా అరుణ్ కుమార్ వీర ధీర శూరన్ అనే చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో వీర ధీర శూర అనే టైటిల్‌తో వచ్చింది. అయితే ఈ రోజు ఉదయం థియేటర్లలో విడుదల కావలసిన ఈ సినిమాకు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విడుదలపై మధ్యంతర నిషేధం విధించడంతో ఉదయం 9 గంటలకు పడాల్సిన షోలు అన్నీ క్యాన్సిల్ అయ్యాయి. 'వీర ధీర శూర పార్ట్ 2' చిత్రాన్ని హెచ్.ఆర్ పిక్చర్స్ పతాకం మీద రియా శిబు ప్రొడ్యూస్ చేయగా, ఈ మూవీ రిలీజ్ మీద స్టే కోరుతూ ముంబైకు చెందిన ప్రొడక్షన్ కంపెనీ బీ4యు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. చిత్ర నిర్మాణ సంస్థ తమకు శాటిలైట్ హక్కులను విక్రయించిందని, అయితే ఒప్పందం ప్రకారం విడుదలకు ముందు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ (ఓటిటి) హక్కులను విక్రయించకూడదు. కాని దానిని ఉల్లంఘిస్తూ నిర్మాత డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ అమ్మేశారని తమ పిటిషన్ లో పేర్కొంది.దీంతో మూవీ రిలీజ్ మీద మధ్యంతర నిషేదం విధించింది. పివిఆర్, ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ స్క్రీన్లలో ఉదయం 9 గంటలకు షెడ్యూల్ చేసిన షోలు అన్నిటినీ క్యాన్సిల్ చేశారు. ఓవర్సీస్‌లో షోలు కూడా పడాల్సి ఉంది. కానీ అక్కడ షోలు క్యాన్సిల్ అయ్యాయ్ అని సమాచారం. గురువారం వీరధీరశూర పార్ట్ 2 రిలీజ్ కాగా, బుకింగ్స్ ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రమోషన్లు కూడా అంతగా జరగలేదు. ఒక రోజు విక్రమ్ టీమ్ వచ్చి మీడియాని కలిసి, ప్రెస్ మీట్ పెట్టి ఇంటర్వ్యూలు ఇచ్చి వెళ్లిపోయారు. తమిళంలో కూడా బుకింగ్స్ అంతగా ఏమి లేవు. వీర ధీర శూర సినిమా వస్తున్నట్టుగా మాకు తెలీదే అంటూ కొంత మంది సెటైర్లు కూడా వేస్తున్నారు.

# పని రాక్షసుడు చిరంజీవి : జేడీ చక్రవర్తి



మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో టాప్ హీరోగా ఎదిగారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండడం ఆయన మనస్తత్వం. ఎప్పుడు కూడా పెద్దగా వివాదాల జోలికి వెళ్లరు. తనని ఎవరైన పొగడడమే తప్ప విమర్శించడం అనేది ఉండదు. చిరంజీవిపై చెత్త చెత్త వార్తలు వస్తే.. మెగా ఫ్యాన్స్ అస్సలు సహించరు. అయితే ఓ సారి గులాబి హీరో జేడి చక్రవర్తి ..చిరంజీవి పెద్ద దుర్మార్గుడు.. రాక్షసుడని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. జేడీ చక్రవర్తి ఓ మెగా అభిమాని . ఆయన హార్డ్ కోర్ ఫ్యాన్. ఆర్జీవీ గ్యాంగ్‌లో జేడీ చక్రవర్తి ఉన్నా కూడా.. అతనికి ఎవరిపైన ప్రేమ, అభిమానం ఉంటే వ్యక్తపరిచే విధానం వేరేలా ఉంటుంది. అప్పట్లో అలీతో సరదాగా షోలో జేడీ చక్రవర్తి మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. చిరంజీవి ఎంత కష్టపడతాడు అని చెప్పడానికి జేడీ చక్రవర్తి కొన్ని పరుష పదాలని ఉపయోగించాడు. ఘరానా మొగుడు సినిమా షూటింగ్ టైంలో జరిగిన సంఘటనని గుర్తు చేసుకుంటూ వారంకి పైగా రోజూ షూటింగ్ జరుగుతోందట. అందరూ వస్తున్నారు.. పోతోన్నారు కానీ.. చిరంజీవి మాత్రం షాట్ అయిపోయిన తర్వాత కూడా పక్కనే ఉన్న అంబాసిడర్ కార్లో పడుకుంటున్నాడట. అప్పట్లో కార్‌వ్యాన్స్ ఉండవు కాబట్టి మేకప్ రూమ్‌లో పడుకునేవారు. అయితే నేను చిరంజీవి గారిని కార్లో ఎందుకు పడుకున్నారు అని అభిమానిగా ఉండబట్టలేక అడిగాను. అప్పుడు ఆయన సమాధానం ఇస్తూ.. నేను ఒక వేళ మేకప్ రూంలో రెస్ట్ తీసుకుంటే.. నన్ను చిత్రయూనిట్ పిలవదు.. అందుకే ఇక్కడ పడుకున్నాను.. ఇక్కడ ఉంటే డైరెక్టర్ షాట్ రెడీ అంటే నాకు వినిపిస్తుంది.. నేను వెంటనే వెళ్లొచ్చు అని చెప్పారు. ఆయన అంత పని రాక్షసుడు.. దుర్మార్గుడు అంటూ చిరు పడే కష్టం గురించి చాలా గొప్పగా చెప్పుకొచ్చాడు జేడి. ఇక జ్వాల సినిమా టైంలోనూ రాళ్ల పగిలే ఎండలోనూ ఎంతో కష్టపడ్డారని, చర్మం కూడా కమిలిపోయిందని అన్నారు. జేడీ గతంలో చేసిన కామెంట్స్‌ని ఇప్పుడు మెగా అభిమానులు నెట్టింట్లో ట్రెండ్ చేస్తున్నారు.